

GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 171 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం, 21 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్








## ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ

# పరోక్ష హెచ్చరిక

### విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పుఅదే
### మనకు అతిపెద్ద శతృవు విదేశాలపై ఎంతగా
### ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

**గాంధీనగర్,సెప్టెంబర్20 (సమయజ్యోతి):**

హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## రహదారి భద్రత పేరిట

# ప్రజలపైభారమా

### వాహనాలు కొంటే పన్ను వేయడమా

### రేవంత్సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**



పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటు-ను పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే అని నిప్పులు చెరిగారు. రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీ-లను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు- వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టు-కుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## వీసా ధరల పెంపు
## మోడీదే పాపం - రాహుల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20 (సమయజ్యోతి):**



హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

## అందుకోసం వివిధ పథకాలు

# అమలు చేస్తున్నాం

### ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను
### చేస్తాం ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
### వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
### మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

## శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**



తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు


కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

### మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**



హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

### కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను
### హెచ్చరించా ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే రాజకీయాల్లో తొక్కుకుంటూ
### ముందుకు పోవాల్సిందే మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్20 (సమయజ్యోతి):**



సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. మిగతా 2లో

# శ్రీవాణి బడిలో బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట, సెప్టెంబర్20(సమయజ్యోతి):**

స్థానిక సిద్దిపేట పట్టణంలోని శ్రీవాణి స్కూల్ భారత్ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు .బతుకమ్మ పండుగ ఇది మన తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే పండుగ తెలంగాణ ఉనికిని సంప్రదాయాన్ని తెలియజేసే పండుగగా మహాళయ అమావాస్య మన తెలుగింటి ఆడపడుచులు పూలనే గోపురం గా పేర్చి తమ శ్రావణమైన గొంతుతో లయబద్ధంగా పాడే పాటలను చేసే నృత్యాలు చూసే వారికి కనుల పండుగ ఉంటుంది తొమ్మిది రోజులు తొమ్మిది తీరులు 1 వ రోజు ఎంగిలిపూల బతుకమ్మ ,2 వరోజు అటుకుల బతుకమ్మ ,3వరోజు ముద్దపప్పు బతుకమ్మ ,4వ రోజు నాన బియ్యం బతుకమ్మ ,5వ రోజు అట్ల బతుకమ్మ, 6వరోజు అలిగిన (అర్రెం) బతుకమ్మ,7 వరోజు వేపకాయ బతుకమ్మ 8 వెన్న ముద్ద బతుకమ్మ 9వరోజు సద్దుల బతుకమ్మ ,ఈ బతుకమ్మ పండుగను ముందస్తుగా విద్యార్థిని , ఉపాధ్యాయినీలు తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి మరియు పసుపు ముద్దలతో కొలిచే గౌరమ్మ ఆడపడుచులకు పసుపు కుంకుమలతో సౌభాగంగా ఉండాలని ఆశీర్వదిస్తుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు గారు విచ్చేసి అనంతరం విద్యార్థినిలతో బతుకమ్మ ఆటపాటలతో ఆటలాడుతూ ఎంతో మురిసిపోయారు అనంతరం పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే గొప్ప పండుగని విద్యార్థులు చదువుతోపాటు పండుగ విశిష్టత గురించి తెలియజేస్తూ ఈ పండుగను గత 12 సంవత్సరాల నుంచి మా పాఠశాలలో బతుకమ్మ పండుగను జరుపుతున్నామని ముందస్తుగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోమటి చెరువుకు వెళ్లి బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి చేర్చి తమ వెంట తీసుకువచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకొని తమ ఆనందాన్ని ఒకరికొకరు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

మొదటిపేజీ తరువాయి

పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు.

# ఐదేళ్లపాటు శ్రీవారి సొమ్ముదోపిడీ

**-వైకాపతో పాటు ఆనాటి అధికారులకు వాటా-ఆనాటి ఛైర్మన్ భూమనకు అన్నీ తెలుసు**

**-మళ్లీ విచారణతోనే నిజాలు వెలుగు చూస్తాయి-మీడియా సమావేశంలో టిటిడి బోర్టు సభ్యులు భాను ప్రకాశ్**

**తిరుపతి,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. స్వామి వారి హుండీని వైసీపీలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. గతంలో టీటీడీ నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు వెళ్లాయని ఆరోపించారు. శనివారం తిరుపతి వేదికగా భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో పవిత్రమైన శ్రీవారి హుండీ నుంచి విదేశీ డాలర్లను దొంగతనం చేసిన కేసును తిరిగి విచారణ చేసేందుకు ఏపీ హై కోర్టు సంచలన ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు భానుప్రకాష్ రెడ్డి.లోక్ అదాలత్‌లో రాజీ అయితే ఏపీ హైకోర్టు ఉత్తర్వులతోనే మళ్లీ విచారణ సాధ్యమని చెప్పుకొచ్చారు. శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సీబీసీఐడీ విచారణ చేసి అక్టోబర్ 13వ తేదీలోపు సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో ఉన్నతాధికారులుగా పని చేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని విమర్శించారు. సీబీసీఐడీ సీల్డ్ కవర్ నివేదిక హై కోర్టుకు అందిన వెంటనే కీలకమైన వ్యక్తులు జైలుకెళ్లడం ఖాయమని హెచ్చరించారు. శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో ఇలా దొంగలిస్తే ఉరిశిక్ష విధించారని గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో రోజుకూ రూ.10 నుంచి రూ.12 లక్షల వరకు కొట్టేసే వారని... అలా ఎన్నో సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని... చెన్నై సమాచార కేంద్రం లో ఆస్తులను రాయించుకున్నారని భాను ప్రకాష్ రెడ్డి విమర్శించారు. లోక్ అదాలత్‌ఈ కేసును రాజీ చేయించేశారని చెప్పు కొచ్చారు. పోలీసు శాఖ నుంచి తీవ్రమైన వత్తిడి వల్ల లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటున్నట్లు విజిలెన్స్ నివేదికలో పేర్కొందని గుర్తుచేశారు. ఈ సంఘటన జరిగినప్పుడు కరుణాకర్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నారని తెలిపారు. గోవింద దాసుగా చెప్పుకున్న కరుణాకర్ రెడ్డి అప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అప్పట్లో ఈ కేసు విచారణ చేసిన వ్యక్తి అప్రూవర్‌గా మారారని తెలిపారు. ఆయన సంచలన నిజాలను వెలుగులోకి తీసుకురాబోతున్నారని చెప్పుకొచ్చారు. గతంలో సీసీ టీవీ ఫుటేజ్ మొత్తాన్ని డిలీట్ చేసేశారని ఆరోపించారు. పరకామణిలోనే కాదని... తులాభారంలో కూడా గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు చేతివాటం ప్రదర్శించారని విమర్శించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు పూర్తి అయిపోగానే గత పాలకులకు సహకరించిన వారిని టీటీడీ నుంచి పంపేస్తున్నామని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

**-హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు-ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు**

**-వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే-నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు**

**-ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్**

**వాషింగ్టన్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడం తో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్ల రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలు చుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రెనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్ల గొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్



నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికా లోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

## నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ

## ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత

**రాయచోటి,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.



# ఉద్యోగాల ఆశతో ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్

## డబ్బుల కోసం బెదిరించి..లూటీ-ఇలాంటి వారి ట్రాప్‌లో పడొద్దన్న విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు- అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు.

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక
ఆదివారం,
21 సెప్టెంబర్ 2025


# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతకమ్మ పండగ

సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి

ములుగు పల్లె పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

భూపాల్ పల్లి జిల్లా మహా ముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి .ముందస్తుగా పాఠశాలలోబతకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు సేకరించిన వివిధ రకాల పూలతో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి తీరొక్క పూల తో అందమైన బతుకమ్మలు పేర్చి ఒక దగ్గర పేర్చి పాటలు పాడుతూ కోలాటాల మధ్య బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ అని బతుకమ్మ పండుగ మన తెలంగాణ యొక్క విశిష్టతను తెలుపుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పేర్కొన్నారు పూలతో బతుకమ్మను పేర్చేది కేవలం తెలంగాణలో మాత్రమే అని పూలను దేవతలుగా కొలిచే సాంప్రదాయం మనకు ఉందని పేర్కొన్నారు బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతాయని ముఖ్యంగా విదేశీయులు సైతం ఇక్కడికి వచ్చి బతుకమ్మ సంబరాలను వీక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. పూలను దేవతలుగా కొలిచే సంస్కృతి ఇందులో దాగి ఉందని పేర్కొన్నారు బతుకమ్మ పూలు నీటిని శుద్ధి చేస్తాయని పేర్కొన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్ నాయక్ సక్కరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి సంఖు చంద్రకళ పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి పి వెంకటేష్ ఆర్టు టీచర్ పి వెంకటేష్ సిఆర్పి బాబు రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతారెడ్డి నాగరాజు సంపంగి సదయ్య రాజయ్య మధ్యాన్న భోజన వర్కర్స్ సత్తమ్మ విజయ కిస్టమ్మ లక్ష్మి నిర్మల తదితరులు పాల్గొన్నారు



# సుంకిడి ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న హిందీ దినోత్సవం, బతుకమ్మ ముందస్తు సంబరాలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్.




తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో %ఎఅఅ% ఒకేరోజు రెండు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హిందీ దినోత్సవం వారోత్సవాల ముగింపు కార్యక్రమం హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు పాఠశాల హిందీ సీనియర్ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే నిర్వహించగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల, నృత్య, పోటీలను నిర్వహించారు. ఇందులో గెలిచిన విద్యార్థులందరికీ బహుమతులను హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పెట్కులే ముఖ్య అతిథుల చేత అందించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పిజిహెచ్ఎం జైవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ భాష హిందీ సేవలో కి సీనియర్ హిందీ ఉపాధ్యాయుడు సుకుమార్ పెట్కులే హిందీ దినోత్సవం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఇందులో ముఖ్యంగా చిత్రలేఖనంలో విద్యార్థులు వారి మనో భావాలను హిందీ యొక్క గొప్పతనాన్ని చిత్రాల ద్వారా గీయడం అభినందించదగ్గ విషయమని, హిందీని అందరు నేర్చుకొని జాతీయ ఐక్యతకు పాటుపడ్డ హిందీ భాష కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా హిందీ భాషను నేర్చుకోవాలని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి అన్నారు. హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ హిందీ సేవ సమితికి మూడవసారి తనను జిల్లా హిందీ ఉపాధ్యాయులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హిందీ భాష సేవకై ఉమ్మడి జిల్లాలో ఉన్న హిందీ ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నారని దాదాపు అన్ని పాఠశాలలో దినోత్సవ కార్యక్రమాలు జరిపి హిందీ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పుతున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చేసిన జై జై తెలంగాణ చదువుల తల్లి వమ్మ పాటలపై చేసిన లేజిమ్స్ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి సుజాత మేడం వారి నేతృత్వంలో ముందస్తు బతకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు డీజే పాటలపై స్టెప్పులు వేసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకొని పాఠశాల సమీపంలో ఉన్న సుంకిడి వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, గజాన్, రామ్ రెడ్డి, సుకుమార్ పేట్కులే, శ్రీనివాస్ రెడ్డి , సంజీవరెడ్డి ,పిడి నాందేడ్ గ్రామస్తులు మహిళలు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరిగా హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్ కులే మరియు మరియు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినందుకు ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత మేడంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# రాశి కొత్త పత్తి రకం పై రైతులకు అవగాహన సదస్సు

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

రాశి కంపెనీ ఆధ్వర్యంలో టెరిటరీ బిజినెస్ మేనేజర్ ప్రమోద్ పీఓ శ్రీనివాస్ రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మేనేజర్ పిఓ మాట్లాడుతూ మండలంలోని మచ్చపూర్ మన్కపూర్ లింగపూర్ ముత్నూర్ డోంగురుగావ్ మచ్చపూర్ తాండ రైతులకు రాశి అమేజ్ యొక్క ప్రత్యేకతలను ఉపయోగాలను మధ్యస్థం నుండి బరువైన నేలను అనుకూలించి రెండవ పంటకు సరైన ఎంపిక త్వరగ కాపుకు చేరుతుందని కేవలం రెండు కొతలలోనే అధిక దిగుబడులిచ్చి రసం పీల్చు పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని ప్రదర్శన పై వాటి ప్రయోజనాలను వివరించారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఐకెపి సీసీలు, వివోఏలకు శిక్షణా

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం సీసీలకు, వివోఎ లకు గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ, ఆడిట్ అభ్యంతరాలపై వివరణల పై శిక్షణా ఇచ్చారు. కార్యక్రమంలో సీబీఓ ఆడిటర్ భోజన్న, ఏపీఎం గంగారాం, సీసీలు, సుష్మ ,సాయన్న, స్వరూప, వివోఏలు, అకౌంటెంట్ యుగేందర్ పాల్గొన్నారు



# కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో నిర్వహించిన కళా ఉత్సవ్ -2025 పోటీల్లో బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన పదో తరగతి విద్యార్థిని సాయి శివాని జిల్లా స్థాయిలో మూడవ బహుమతి లభించింది. పాటల పోటీలలో రిమ్నా సుబుర్ అఫీజాకానం, మహేకుకౌసర్, ఆయేషా కానం, కాశ్మీర్ పై పాడిన దేశభక్తి పాట (తృతీయ బహుమతి) అలరించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం ఎం.ప్రశాంత్ కుమార్, గైడ్ టీచర్ కవితా రాణి పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి- రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

మండలంలోని లింగాపూర్ లో గల ప్రాథమికొన్నత పాఠశాల లో శనివారం కళా జాత బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల అవగహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళా జాత బృందం సభ్యులు విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగహన కల్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం గ్రామ పాఠశాలలో అవగహన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రతి విద్యార్థి అవగహన కలిగి ఉండాలని విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు వచ్చే సంక్రమిత, అసంక్రమిత వ్యాధులతో పాటు, సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చరణ్ సింగ్, కళా జాత బృందం సభ్యులు రవి,మురళి, దుర్వత, ఉపాధ్యాయులు మాధవి, పాఠశాల కమిటీ చైర్మన్ పోలె విష్ణు కాంత్, గ్రామ స్తులు భాస్కర్ బలవంత్,రాహుల్, ఓం కుమార్ సునీల్ తదితరులు ఉన్నారు



# గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసిన మొహమ్మద్ అలీ షబ్బీర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. వివిధ గ్రూపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషికం అందించారు.



# జాతీయ క్రీడా పోటీలకు పోచంపాడు గురుకుల విద్యార్థి ఎంపిక



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మెండోరా

మహారాష్ట్రలోని జనత ఆర్ట్స్, కామర్స్ కాలేజ్ స్పోర్ట్స్ హాల్లో నిర్వహిస్తున్న జాతీయ క్రీడలకు పోచంపాడు బాలుర విద్యార్థి ఎం.కళ్యాణ్ 8వ తరగతి ఎంపికైనట్లుగా శనివారం ప్రిన్సిపల్ కే సురేందర్ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి సరూర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ పాటవాలను ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కళ్యాణను వారు అభినందించారు.

# లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని శనివారము నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, లింబాద్రి గుట్టను క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం సూచనలు జారీ చేశారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలి. పార్కింగ్ ప్రాంతాలను సక్రమంగా గుర్తించి భక్తులను సులభంగా గమ్యస్థానానికి చేర్చేలా చూడాలి. భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, లైటింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా భక్తులకు మార్గదర్శనం చేయాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించబడేందుకు పోలీసులు, రెవెన్యూ, దేవాదాయ, స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా భీంగల్ సీఐ సత్యానారాయణ , భీంగల్ ఎస్సై శ్రీ సందీప్, ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332


సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసు కుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవు తున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టెక్‌ కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బ కొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమిత మయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామ కాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు- బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగు తోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మంద గమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతో పాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నె సోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందు కోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యో ల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు.

# సామాజిక న్యాయ సాధనే "బాపూజీ". లక్ష్యం.




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

భారత స్వాతంత్ర సమర యోధుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీమంత్రి , రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ గౌరవ పురస్కారాలు పొందిన మహానేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. పోరాటం, సాహసం, ధైర్యం, పట్టుదల, త్యాగం, అంకితభావం, ఉద్యమ స్ఫూర్తి, పాలనాదక్షత, ప్రజాహిత సేవ, విలక్షణమైన నాయకత్వ లక్షణాలు గల సమ్మేళనమే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ..స్వాతంత్ర సమర స్ఫూర్తి గల ఆయన పెత్తందారి, దోపిడి సామాజిక వ్యవస్థ పై తిరుగుబాటు చేశాడు. దోపిడీకి గురవుతు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన నాయకుడు. క్విట్ ఇండియా ఉద్యమం కు అనుగుణంగా హైదరాబాదులో సత్యాగ్రహ కార్యక్రమాలు నిర్వహిస్తూ, హైదరాబాద్ రాష్ట్రం భారత దేశంలో విలీనం కావాలని ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప ధైర్యశాలి. ఆ ప్రజా ఉద్యమంలో పాల్గొన్నందుకు కు 13 సార్లు అరెస్ట్ వారెంట్లు నాటి ప్రభుత్వం జారీ చేసినా భయపడలేదు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న కనీస సౌకర్యాలు లేని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని, (ప్రస్తుతం తెలంగాణ) గిరిజన ప్రాంతమైన పూర్వ ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుతం కొమురం భీం ఆసిఫాబాద్) లోని వాంకిడి గ్రామం లో పద్మశాలి సామాజిక వర్గం లో జన్మించాడు. తన మూడు సంవత్సరాల వయసులో తల్లి మరణించింది. రాజు రామ ఘర్ లో బాల్యము గడిపిన ఆయన ప్రాథమిక విద్యను ఆసిఫాబాద్ లో, తన 20వ ఏట మిడిల్ స్కూల్ పాసై, 23 వ సంవత్సరం మెట్రిక్యులేషన్ పాస్ అయ్యాడు. 25వ ఏట హైదరాబాదులో న్యాయ వాద కోర్సు పాసై న అనంతరం 1945 లో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. తన జీవిత భాగస్వామి డాక్టర్ కొండ శకుంతలాదేవి. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. తన కుమారుడు ఒకరు భారత వైమానిక దళం లో ఉంటూ దేశ సేవలో వీర మరణం పొందాడు.హైదరాబాదులోని సచివాలయానికి సమీపంలో హుస్సేన్ సాగర్ తీరాన (ప్రస్తుతం నెక్లెస్ రోడ్) భూమి కొని జలదృశ్యం అనే పేరుతో గృహం నిర్మించుకొని అందులో నివసించే వాడు. కానీ 2002లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయగా, కోర్టుకు వెళ్లిన ఆయనకు కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చింది. అతని అంత్యక్రియలు సైతం సెప్టెంబర్ 21, 2012లో జలదృశ్యం లోనే జరిగాయి.స్వాతంత్రోద్యమ కాలంలో 1941 లో మహాత్మా గాంధీతో కలిసి, ఆయన అడుగు జాడల్లో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. అలాగే దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత హైదరాబాద్ సంస్థానం నిజాం ప్రభువు ఆధీనంలో ఉన్న క్రమంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 1947 -48 మధ్యకాలంలో ఉద్యమానికి నాయకత్వం వహించాడు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని 1947 డిసెంబర్ 4న నిజాం నవాబు మీద బాంబు విసిరిన నారాయణ రావు పవార్ బృందంలో లక్ష్మణ్ బాపూజీ కూడా నిందితుడు. అజ్ఞాతంలో ఉండి తన ప్రాణాలు కాపాడుకున్నాడు.1952-69 మధ్య కాలంలో జరిగిన నాన్ ముల్కీ ఆందోళనలో పాల్గొన్నారు.

### రాజకీయ జీవితం-కీలకపాత్ర"

ఆనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పై ప్రభుత్వం విధించిన నిర్బంధం తొలగించిన తర్వాత 1945 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత 1952 వ సంవత్సరం లో జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైనాడు. 1957 లో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడు కావడం వల్ల, పద్మశాలి సామాజిక వర్గం అధికంగా ఉన్న నల్గొండ జిల్లా కు, మారి 1957లో చిన్న కొండూరు, (ప్రస్తుతం భువనగిరి) నియోజకవర్గం నుండి గెలిచి 1957-60 మధ్యకాలంలో నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా , ఆ తర్వాత 1960-62 మధ్యకాలంలో దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్, లఘు పరిశ్రమలు, చేనేత , టెక్స్టైల్ శాఖ మంత్రిగా, పదవులు నిర్వహించి ఆ శాఖ లకు వన్నె తెచ్చాడు.1967-69 కాలంలో కాసు. బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వం లో కార్మిక మరియు సమాచార శాఖ మంత్రిగా రెండు పర్యాయములు కేబినెట్ మంత్రిగా ప్రశంసనీయమైన పదవులు నిర్వహించి అందరి మన్ననలు పొందిన ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్.1962 లో మును గోడు నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా విఫలమయ్యాడు. కానీ 1967-72మరియు 1972-78 వరకు రెండుసార్లు భువనగిరి అసెంబ్లీ కి ఎన్నికయ్యాడు. నాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎంపిక సమస్య వచ్చినప్పుడు కూడా దామోదరం సంజీవయ్య గారిని అభ్యర్థిగా నియమించడంలో తన స్వగృహ మైన జలదృశ్యం లో లో సమావేశమైనప్పుడు సంజీవయ్యను ముఖ్యమంత్రిగా ప్రకటించడంలో తన పాత్ర ముఖ్యమైనది. నిమ్న వర్గాలకు ,అన్యాయాలను, వ్యతిరేకతను ఎదుర్కొని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినీ , ముఖ్యమంత్రిగా చేయడం అనేది దేశం లో నే చారిత్రక సంఘటనగా చెప్పవచ్చును. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కాలంలో ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా ,1969 మార్చి 27న తన మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. ఉప ముఖ్యమంత్రి పదవి అవకాశాన్ని దిక్కరించి తెలంగాణ ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప తెలంగాణ వాది గా చెప్పవచ్చును.ఆ తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో తెలంగాణ సాధన సమితి లో క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ, నవంబర్ 2, 2008 న తెలంగాణ రాష్ట్ర హోదా కావాలని గట్టిగా డిమాండ్ చేశారు. తెలంగాణలో ధైర్యము, పట్టు వదలకుండా నాలుగు దశాబ్దాల పాటు అధికారానికి దూరంగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర సాధన కే నిత్యం శ్రమించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.

### వెనుకబడిన వర్గాల అభివృద్ధి కై -ఉద్యమం

హైదరాబాద్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు సంఘాన్ని స్థాపించాడు.బొజ్జం నరసింహులు సహకారంతో 1950 సంవత్సరంలో స్థాపించి బలహీన వర్గాల ఉద్యమానికి నాయకుడిగా గణనీయమైన కృషి చేశారు. వెనుకబడినవర్గాల స్థితిగతులను మెరుగు పరచుటకు నియమించిన "కాక - కాలేల్కర్ "కమిషన్ రాష్ట్ర పర్యటన సందర్భంలో ముఖ్య పాత్ర పోషించాడు. బీసీల తో పాటు ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ హక్కుల పరిరక్షణ కు , సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటం చేశాడు. అనంతరాము కమిషన్, మురళీధర్ కమిషన్ లు బీసీల కొరకు చేసిన సిఫార్సుల అమలుకు , సర్దార్ గౌతు లచ్చన్న తో పాటు అనేకమందిని ఐక్యపరచి 1986 లో బి సి ల సభ తిరుపతి లో ఏర్పాటు చేసి ,విజయవంతం చేయడం లో ఎన లేని కృషిచేసిన బాపూజీకి గుర్తుగా ఆ సభా వేదిక కొండా లక్ష్మణ్ బాపూజీ కి "ఆచార్య"అనే బిరుదును ప్రధానం చేసింది.

### వృత్తిదారుల కోసం-సహకార ఉద్యమం

ఒకవైపు దేశ స్వాతంత్ర్యానికి పోరాటం చేస్తూనే, మరోపక్క వృత్తిదారుల దయనీయ స్థితిగతులను, మెరుగు పరచుటకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు సహకార ఉద్యమాన్ని చేపట్టి, గ్రామ, గ్రామాన సహకార సంఘాలను నెలకొల్పాడు. అంతటితో తృప్తి చెందక, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేసాడు. బాపూజీ యుక్త వయసులో ఉన్న కాలం నుండి సామాజిక, సాంఘిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే, తన సామాజిక వర్గమైన చేనేత కార్మికుల సంక్షేమానికి గ్రామీణ కుటీర పరిశ్రమల స్థాపనకు విశేషమైన కృషి చేశాడు. గీత, మత్స్య, కుమ్మరి, వడ్రంగి, కంచరి, చర్మకారులు, మేదరి, ఉప్పర, ఇతర వృత్తుల వారికి సహకార సంఘాలను నెలకొల్పి వృత్తిదారుల ఆర్థిక పురోభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషి చేశాడు.మహాత్మ పూలే, అంబేద్కర్ అందించిన ఆలోచన బడుగు బలహీన వర్గాలను ఏకం చేసే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నాయకుడు. తన జీవితం బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమని చెప్పవచ్చును.ముక్కుసూటి స్వభావం, నాయకత్వ పటిమ, సమర్థతను బట్టి రెండు సందర్భాల్లో ముఖ్యమంత్రి పీఠానికి ముందున్నా కూ డా కాంగ్రెస్ లోని అంతర్గత రాజకీయాల కారణంగా ముఖ్యమంత్రి కాలేకపోయాడు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ సిఫార్సులను వ్యతిరేకించిన సందర్భంలో అసంతృప్తిగా ఉన్న ఆయన 1987లో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశాడు.హైదరాబాదులో అఖిలభారత పద్మశాలి సంఘం ఏర్పాటులో ముఖ్య పాత్ర వహిస్తూ, తెలంగాణలో చేనేత సహకార సంఘాల స్థాపనకు, పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేశాడు.ఆయనకు గుర్తుగా తెలంగాణ ప్రభుత్వం 2014 లో హైదరాబాదులో ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని, శ్రీ కొం డా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చరల్, విశ్వవిద్యాలయంగా ప్రకటించింది. ఆయన పుట్టిన రోజు , సెప్టెంబర్ 27 న ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2009-12 మధ్య తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, చలిని సైతం లెక్కచేయకుండా ఆయన 97 సంవత్సరాల వయస్సులో కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసిన నిఖార్సైన గొప్ప తెలంగాణవాది బాపూజీ ..

### అవార్డులు:

1963 హైదరాబాద్ సెంట్రల్ కోఆపరే టివ్ యూనియన్ వజ్రోత్సవాల సందర్భంగా సహకార రత్న గోల్డ్ మెడల్అమెరికా బయోగ్రాఫికల్ ఇనిస్టిట్యూట్ వారి డిస్టింగ్విస్ట్ లీడర్ షిప్ గోల్డ్ మెడల్.2002 సంవత్సరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డ్ ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఫిలాన్ త్రఫి అవార్డు.స్పెయిన్ దేశానికి చెందిన ఆల్బర్ట్ స్విట్జర్ అంతర్జాతీయ ఫౌండేషన్ వారి బంగారు పతకం.ఆస్ట్రేలియా అండ్ ఏసియా సివిల్ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ సిడ్నీ వారి డిస్టింగ్విస్ట్ ఫెలోషిప్ 2010 అవార్డ్ ను అందుకున్నాడు.శ్రీ బాపూజీ లాంటి సామాజిక ఉద్యమ నాయకులు అరుదుగా కనిపిస్తారని, చెప్పవచ్చును వారి ఆశయసాధనకు భావ చైతన్యం, సామాజిక ఉద్యమకారులు వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి జిల్లా కేంద్రంలో బాపూజీ విగ్రహాలను నెలకొల్పు టకు కృషి చేయాలి. తను నివాసస్థలమైన జల దృశ్యాన్ని మ్యూజియంగా మార్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు...

కామిడి సతీష్ రెడ్డీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.లి (సెప్టెంబర్ 21న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా)...తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 20 బజార్ హత్నూర్**

బేల మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కాలేజ్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి .వైస్ ప్రిన్సిపాల్ డా గెడం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక వింగ్ ఇంచార్జి శ్రీ మతి పుష్ప మాట్లాడుతూ ..బతుకమ్మ పండుగ సైన్స్ తో ముడిపడి ఉంది అని బతుకమ్మ పండుగ లో ఉపయోగించే తంగేడు పూలు గునుగు పూలు నీళ్ళ లో నిమజ్జనం చేయడం వలన నీళ్ళ లో ఉండే సూక్ష్మజీవులు నశించి నీళ్లు శుభ్రం అవుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ డా గెడం ప్రవీణ్ సాంస్కృతిక ఇంఛార్జి శ్రీ మతి పుష్ప ఐ సి సి మెంబెర్ శ్రీ మతి ప్రియాంక సీనియర్ అధ్యాపకులు ఆమోల్ బిందు సౌందర్య విజయ సంజీవ్ అనికేత్ పాల్గొన్నారు



# తొమ్మిది బతుకమ్మలతో సందడి చేసిన విద్యార్థులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులు శనివారము తొమ్మిది బతుకమ్మలతో బాల్కొండ పట్టణంలో సందడి చేశారు. రకరకాల పూలతో తొమ్మిది బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం ఉపాధ్యాయినీలు, విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో పట్టణంలో బతుకమ్మ సంబరాలను అంబరాన్ని తాకించేలా పండుగ వాతావరణం ను కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే రామలక్ష్మి, హెడ్ మాస్టర్లు కే సుబ్బారెడ్డి , కే నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.





# ఎంహెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడుగా ప్రభాకర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 20.**

మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సుంకే ప్రభాకర్ ను నియమించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ నియమాక పత్రాన్ని అందజేశారు. సమితి తనపై ఉంచిన విశ్వాసానికి ప్రభాకర్ కృతజ్ఞతలు తెలుపుతూసమితి సిద్ధాంతాలు లక్ష్యాలను గ్రామాలనుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తరించి మాదిగ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .



# సెప్టెంబర్ 23 లోపు ఎస్.ఐ.ఆర్ సన్నదత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సెప్టెంబర్ 23 లోపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) సన్నద్ధత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఆయన, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం ఎస్.ఐ.ఆర్ సన్నద్ధత రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 23 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితా, 2002 ఎస్.ఐ.ఆర్ లో ఉన్న ఓటర్ల కామన్ డెటాతో కెటగిరి ఏ, 2002 ఎస్.ఐ.ఆర్ లో నమోదు కాకుండా 1987 కంటే ముందు జన్మించిన ఓటర్లతో కేటగిరి బి, పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించి బూత్ స్థాయి అధికారులు రిపోర్టును సెప్టెంబర్ 23 లోపు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవిన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు రాధాబాయి అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న లిస్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్‌లి లో భాగంగా వేములవాడ పరిధిలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో కలిపి 82 ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేస్తారని వివరించారు. ప్రతి రోజూ 10 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత పాల్గొన్నారు.



# చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి: డివిబి స్వామి

**ఒంగోలు,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం, ప్రతి కుటుంబ సాధికారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సమయ జ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 20.**

మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ కోలాటం ఆడారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ, మహిళా ఉపాధ్యాయులు హేమలత, ఆశా కిరణ్, విద్యారాణి, సునిత పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్) గోదాంలో త్రైమాసిక తనిఖీ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈవీఎంల గోదాంల తనిఖీ నేపథ్యం లో శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై తనిఖీని సమీక్షించారు.



# జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 20.**

జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్నా జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యుటేషన్ తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎఫ్ ఓ నాగిని భాను, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ

**విజయవాడ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్‌ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.

# రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టండి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు రోడ్ల నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను శనివారం ఆదేశించారు. ముందుగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ వద్ద కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి మండలంలోని వంతడుపులకు చేరుకొని గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పురోగతిని పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకొని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. వంతడుపుల నుంచి నారెడ్డిపల్లి రోడ్డును ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**ద్విచక్ర వాహనంపై వెళ్లి .**

తాళ్లపల్లిలో రోడ్లను పరిశీలించేందుకు ఎమ్మెల్యే, కలెక్టర్ ద్విచక్ర వాహనాలపై వెళ్లారు. తాళ్లపల్లి నుంచి ముస్కాన్ పేటకు వెళ్లే మట్టి రోడ్డును పరిశీలించారు. కాల్వ పై ఉన్న సీసీ నిర్మాణం ఇటీవల వర్షాలకు దెబ్బతినగా, దానిని పరిశీలించి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు. తాళ్లపల్లి నుంచి బేగంపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి**

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో ఎమ్మెల్యే, కలెక్టర్ పర్యటించగా, పలువురు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్ గ్రామంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటన లో ఈఈ సుదర్శన్ రెడ్డి, పీడీ హౌసింగ్ శంకర్, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి వ్యాసరచనలో ఆవునూర్ విద్యార్థుల ప్రతిభ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్


వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన ( గ్రూప్) పోటీలో ముస్తాబాద్ మండలము ఆవునూరు జెడ్పి పాఠశాల విద్యార్థులు గంగాడి అక్షయ, రొట్టె ఉదయ, కాసారపు తన్మయ శ్రీ ప్రథమ స్థానాన్ని, ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు భారతదేశానికి సంబంధం లేవు" అనే అంశంపై ఉపన్యాస పోటీలో విద్యార్థులు గంగాడి స్నేహిత, రేగుల సాహితి, జక్కుల శ్రావణి, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. ఆయా విద్యార్థులతోపాటు గైడ్ టీచర్ ఆడమ్ గణేష్ ను హెచ్ఎం ఉపాధ్యాయులు అభినందించారు.




# పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము హెచ్ఎం నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.



# మద్యం మత్తులో పోలీస్ స్టేషన్‌లో హెడ్కానిస్టేబుల్‌పై దాడి, అదుపులో నిందితుడు

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 20.

కుబీర్ పోలీస్ స్టేషన్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చిన ఓ వ్యక్తి హెడ్కానిస్టేబుల్‌ను కత్తితో గాయపరిచాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఈ ఘటన సెప్టెంబర్ 18, 2025 రాత్రి 9:30 గంటల సమయంలో జరిగింది. మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన అబ్దుల్ ఖలీమ్ (51) అనే వ్యక్తి తన భార్యతో గొడవపడి మద్యం తాగి కూబేర్ పోలీస్ స్టేషన్‌లోని ఎస్సెహెచ్ఓ గదిలోకి చొరబడ్డాడు. ఆ సమయంలో స్టేషన్ ఇన్‌ఛార్జ్‌గా విధుల్లో ఉన్న హెడ్కానిస్టేబుల్ కె. నారాయణ అతనిని వివరాలు అడగగా, ఆకస్మికంగా నిందితుడు కత్తి తీసి ఛాతిలో గాయపరిచి అక్కడి నుంచి పారిపోయాడు. పోలీసులు వెంటనే గాయపడిన కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స చేసి గాయం వద్ద రెండు కుట్లు వేశారు. దర్యాప్తులో ఖలీమ్ తరచుగా ఇంటి గొడవల కారణంగా సమస్యలు సృష్టించేవాడని, అతని భార్య ఇటీవల కూబేర్‌లోని తల్లి ఇంట్లో ఉంటున్నదని తెలిసింది. నిందితుడు ధర్మాబాద్‌లో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ఐపీఎస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నైల్, కుబీర్ ఎస్ఐ కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు,ఫలితాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :





ఆదిలాబాద్ జిల్లా లోని ప్రభుత్వ,ప్రైవేటు,సాంఘిక సంక్షేమ,గురుకుల,మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మొదటి సంవత్సరం అడ్మిషన్లు,యుడైస్,ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం,గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం లో డీఐఈఓ గణేష్,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా,విద్యా బోధన పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లు,యుడైస్,ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం,గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష,అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద,బడుగు,బలహీన,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని,వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి కళాశాలలో వారం వారం స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు,త్రైమాసిక పరీక్షలు,అర్ధ వార్షిక పరీక్షలు,ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థుల యుడైస్,అపార్,పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ,ప్రయివేట్ కళాశాలలకు సంబంధించిన ప్రిన్సిపల్స్ వారి వారి కాలేజి లో విద్యార్థుల సంఖ్య,గైర్హాజర్,ఎంతమంది అడ్మిషన్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకొని,విద్యార్థులు కళాశాలలకు రాకపోతే హోమ్ విసిట్ చేయాలనీ,ప్రతీ రోజూ స్టడీ అవర్స్ ఏబీసీడీ గ్రూపులు గా ఏర్పాటు చేసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు.

# వికలాంగుల, వృద్ధుల కష్టాల పై కమిషనర్ కు వినతి:ఎమ్మార్పీఎస్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం అభివృద్ధి కొరకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలతో పాటు వికలాంగులు, వృద్ధులు పడుతున్న కష్టాలను వికలాంగుల హక్కుల పోరాట సమితి మీ దృష్టికి తీసుకొస్తున్నము మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మందమర్రి కమిషనర్ తుంగపిండి రాజలింగు కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం అభివృద్ధి గురించి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. వికలాంగులకు ఉపాధి హామీ పథకంలో 150 నుండి 200 పని దినాలకు కల్పించలి, వైన్ షాపులలో టెండర్లు లేకుండా 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, వివాహ ప్రోత్సహక బహుమతులు 5 లక్షలకు పెంచాలి. 18 సంవత్సరాలు దాటిన వికలాంగులకు చదువుతో సంబందం లేకుండ ప్రతి ఒక్కరికి మోటరైజ్డ్ వెహికల్స్ ఇవ్వాలని అన్నారు. మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జీడి సారంగం మాదిగ, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజు మాదిగ, సిరికొండ రవి, కాంపెల్లి కుమార్, రవి మాదిగలు వికలాంగులు, వృద్ధ పెన్షన్ దారులు పాల్గొన్నారు.





# సామాజిక సేవకుడు మహంకాళి శ్రీనివాసులు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రానికి చెందిన సినీ నిర్మాత, పట్టు చీరల వ్యాపారి మహంకాళి శ్రీనివాసులు తనకు జన్మనిచ్చిన నేలతల్లి రుణం తీర్చుకునేందుకు అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పేదింటి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాన్ని అందించారు. మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తన జన్మదినం పురస్కరించుకొని శీనన్న అభిమానులు రక్తదానం చేశారు. అమరచింత పట్టణంలోని మహంకాళి వీధిలోని చౌడేశ్వరి దేవాలయాన్ని 50 లక్షలతో నిర్మించాడు. గత ఏడాది వినాయక చవితి సందర్భంగా పలు మండపాలకు లడ్డు ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ ఏడాది కొన్ని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. చౌడేశ్వరి దేవాలయం వద్ద కవి సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా సుందరంగా అలంకరించిన మండపాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద 10 వేల నగదును అందజేశారు. మహంకాళి శ్రీనివాసులు సంపాదించే సంపాదించే సంపదలో నుంచి సేవ చేయాలన్న సంకల్పంతో ఇలాంటి సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలను, అభిమానాన్ని పొందుతున్నారు. నాకు జన్మనిచ్చిన నేలతల్లి అమరచింతలో సామాజిక కార్యక్రమాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని మహంకాళి శ్రీనివాసులు అన్నారు.

# బండి సంజయ్ కి మోడీ చిత్రపటం గిఫ్ట్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము ఆవునూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న, సైకిల్ అందజేసిన కేంద్ర సహకార మంత్రి బండి సంజయ్ కు మోడీ చిత్రపటాన్ని గిఫ్టుగా అందించాలని ఆకాంక్షిస్తూ తాను సొంతంగా గీసిన మోడీ చిత్రపటాన్ని మండల బిజెపి అధ్యక్షులు సొల్ల కాంతి కుమార్ కు అందజేశారు.



# 62 మంది విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిల్స్ అందజేత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా 20 వేల సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ఆవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము బిజెపి మండల అధ్యక్షులు సొళ్ళ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 10వ తరగతి 62 మంది విద్యార్థులకు సైకిల్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లచ్చాలు, హెచ్ఎం దూడం మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యంగా సైకిల్స్ అందజేయడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. బండి సంజయ్ కుమార్ కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా పొన్నాల సత్యం రెడ్డి, మీస శంకర్, మండల జిలేళ్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బెధుర ప్రశాంత్, చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, బూత్ అధ్యక్షులు ప్రశాంతిరెడ్డి మ, కాసరపు రవి, శక్తి కేంద్రం ఇంచార్జ్ నక్కల రాజు, ఇర్రి బాలరెడ్డి, బద్దీ చెంద్రారెడ్డి, గణేష్, మహేందర్, బుచ్చిరెడ్డి, లక్ష్మ రెడ్డి,శరాకేష్,



ఆంద్రపు శివ, ప్రవీణ్, మహేష్, విశ్వనాథ్, కాసరపు రజినీకాంత్, గంగడి శ్రీకాంత్, సాయి భాస్కర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

## మండల విద్యాధికారి నిజాముద్దీన్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండల స్థాయి క్రీడ పోటీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ చూయించి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారాని,మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు.అలాగే ఆటలలో విద్యార్థులు విధిగా పాల్గొనడమే విజయానికి మొదటి మెట్టు అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.శనివారం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ను అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు,నల్లే శివరాజ్, రాఘవేంద్ర, అనిల్, పిఈటీ లు మీనా కుమారి, సౌమ్య, రవి, రాజు, నవనీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సుంకిడి ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న హిందీ దినోత్సవం,బతుకమ్మ ముందస్తు సంబరాలు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో ఒకేరోజు రెండు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.హిందీ దినోత్సవం వారోత్సవాల ముగింపు కార్యక్రమం హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు పాఠశాల హిందీ సీనియర్ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే నిర్వహించగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస,పాటల,నృత్య,పోటీల ను నిర్వహించారు.ఇందులో గెలిచిన విద్యార్థులందరికీ బహుమతులను హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పెట్కులే ముఖ్య అతిథుల చేత అందించారు.విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పిజిహెచ్ఎం జైవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ భాష హిందీ సేవలో కి సీనియర్ హిందీ ఉపాధ్యాయుడు సుకుమార్ పెట్కులే హిందీ దినోత్సవం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఇందులో ముఖ్యంగా చిత్రలేఖనంలో విద్యార్థులు వారి మనో భావాలను హిందీ యొక్క గొప్పతనాన్ని చిత్రాల ద్వారా గీయడం అభినందించదగ్గ విషయమని,హిందీని అందరు నేర్చుకొని జాతీయ ఐక్యతకు పాటుపడ్డ హిందీ భాష కోసం అందరూ కృషి చేయాలని అన్నారు.ముఖ్యంగా హిందీ భాషను నేర్చుకోవాలని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి




అన్నారు.హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ హిందీ సేవ సమితికి మూడవసారి తనను జిల్లా హిందీ ఉపాధ్యాయులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హిందీ భాష సేవకై ఉమ్మడి జిల్లాలో ఉన్న హిందీ ఉపాధ్యాయులంతా కృషి చేస్తున్నారని దాదాపు అన్ని పాఠశాలలో దినోత్సవ కార్యక్రమాలు జరిపి హిందీ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పుతున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు చేసిన జై జై తెలంగాణ చదువుల తల్లి వమ్మ పాటలపై చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి సుజాత మేడం వారి నేతృత్వంలో ముందస్తు బతకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు డీజే పాటలపై స్టెప్పులు వేసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకొని పాఠశాల సమీపంలో ఉన్న సుంకిడి వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి,గజాన్,రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సంజీవరెడ్డి పిడి,నాందేడ్ గ్రామస్తులు,మహిళలు,విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరిగా హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే ని,బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినందుకు ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత మేడంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

# పిఎం శ్రీ పథకం కింద అదనపు తరగతి గదులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

## విద్యా వ్యవస్థలో సమూల మార్పులు జరగాలని,విద్యార్థి దశ ఎంతో విలువైనదన్న ఎమ్మెల్యే

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

విద్యార్థి దశ ఎంతో విలువైనదని,ఈ సమయాన్ని వృధా చేయకుండా సరైన రీతిలో వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు.శనివారం ఆదిలాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల – 1లో పీఎం శ్రీ పథకం కింద 2 అదనపు తరగతుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం కు విన్నవించారు.విద్యా వ్యవస్థలో చాలా మార్పులు రావాల్సి ఉందని పేర్కొన్నారు.గతంలో కేవలం 35 మార్కులు వచ్చి పాస్ అయితే సరిపోయేదని,కానీ ప్రస్తుతం కాంపిటీషన్ సమాజంలో ఉత్తమ ర్యాంక్ లు వస్తేనే విద్యార్థికి భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రాథమిక,ఉన్నత విద్య లో సరైన ప్రామాణికతను అందించాలని,అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు.భారతదేశంలోని పురాతన విద్యా వ్యవస్థ పై వివిధ దేశాలు అధ్యయనం చేస్తున్నాయని,అందుకు చదువుల తల్లి సరస్వతీ దేవి ని ఫోటోలు పెట్టి పూజించడమే దీనికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య,ప్రిన్సిపల్ నీలాదేవి,ఉపాధ్యాయులు,బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్,జోగు రవి,విజయ్,కృష్ణ యాదవ్,శ్రీనివాస్,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## రంగురంగుల పూలలో గౌరమ్మ....

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండలకేంద్రంలో ని శ్రీ క్షీరలింగేశ్వర పాఠశాల, శ్రీ జ్ఞాన సంగమ పాఠశాల మరియు మేరీ మెమోరియల్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు మహిళా ఉపాధ్యాయురాలు,విద్యార్థీలు కలిసి తీరక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి, అనంతరం పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉత్సాహంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ అట పాటలతో ఆడి పాడారు.ఈ సందర్భంగా శ్రీ క్షీర లింగేశ్వర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ ఆచార్య మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని సంస్కృతి సంప్రదాయాలకు నిలయం మన తెలంగాణ రాష్ట్రం, మనం జరుపుకోనే రంగురంగుల పూల పండుగ బతుకమ్మ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను మనమంతా కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ ఆచార్య,శిలా, జకరయ్య ఉపాధ్యాయులు జీవన్, విజయలక్ష్మి,కళావతి, భీమ్, స్వాతి, సుచిత్ర, షహీన్ బేగం, పార్వతి,విష్ణు,పి ఈ టీ ప్రభు, వెంకటరెడ్డి, జయశ్రీ, అంబికా విద్యార్థుల తల్లిదం తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో, అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో 21 సెప్టెంబర్ నుండి 30 సెప్టెంబర్ వరకు ప్రత్యేకంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా భాగస్వామ్యంతో మహిళా శక్తిని మరింతగా ప్రతిబింబించేలా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించాలని, గ్రామస్థాయి నుంచి మండల, పట్టణ స్థాయిలోని అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులను పరిశుభ్రంగా ఉంచి, సరైన వెలుతురు, పోలీస్ భద్రత వంటి ఏర్పాట్లు చేయాలని, మహిళా సమూహాలు ప్రత్యేకంగా పాలుపంచుకొని ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అన్ని వర్గాల మహిళల ప్రాతినిధ్యంతో 30 సెప్టెంబర్ న జిల్లాలో గ్రాండ్ ఫినాలే "సద్దుల బతుకమ్మ"ను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధం కావాలని, వెలుగుల అలంకరణ, సౌండ్ సిస్టమ్, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఆధునిక సమాచార మాధ్యమాల ద్వారా బతుకమ్మ ఉత్సవాల ప్రచార కార్యక్రమాలు చేపట్టి, ప్రతి ఊరులోని ప్రజలు విశేషంగా పాల్గొనాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు.



# పాట ఉన్నంత వరకు సాయి చంద్ బ్రతికే ఉంటాడు.

## మాజీ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్పర్సన్ రజిని సాయి చంద్.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలో స్వర్గీయ వేద సాయి చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి చంద్ మన మధ్యన లేనప్పటికీ ఆయన ఆశయాలను కొనసాగిస్తానని మాజీ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్పర్సన్ రజిని సాయి చంద్ పేర్కొన్నారు. సాయిచంద్ జన్మదిన సందర్భంగా శనివారం రాత్రి అమరచింత లో సాయిచంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన గలంతో ప్రజలను ఐక్యం చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని అని గుర్తు చేశారు. తన భర్త సాయిచంద్ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా జన్మించిన అమరచింతకు 10 కోట్లతో భారీ గోదామును నిర్మించినట్లు ఆమె గుర్తు చేశారు, సాయి చంద్ అభిమానులకు అండగా ఉంటూ ఆయన ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు ఆమె తెలిపారు, పాట ఉన్నంతవరకు సాయి చంద్ బ్రతికే ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు,బి. ఆర్. ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సింలు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్.చిన్న బాలరాజు, మాజీ కౌన్సిలర్ లెనిన్,బి. ఆర్. ఎస్ నాయకులు డిజె శేఖర్, అబ్రహం, పట్నం సూరి, గోపాల్, రమేష్, వనపర్తి రఘు, డి.



సి. పురుషోత్తం,కొత్తకోట కిరణ్, నబి, జలంధర్ , నజీర్ మన్నాన్,ఎస్. ఎస్. జాన్,ఎస్. పెద్ద బాలారాజు, కె. చిన్న కుర్మన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు 6000 వేల పెన్షన్ ఇవ్వాలని ఆర్. డి. ఓ కార్యాలయం ధర్నా

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

దివ్యాంగులకు 6000 రూపాయలు చేయూత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్. పి. ఆర్. డి. సంఘం ఆధ్వర్యంలో వనపర్తి ఆర్. డి. ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ ప్రభు స్వామి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు నెలకు 6000 వేల పెన్షన్ ఇస్తానని ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినప్పటికీ దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. అక్టోబర్ నుండి దివ్యాంగులకు 6000 వేలు చేయూత పెన్షన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్. డి. ఓ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు బంగారయ్య, ఎస్. లక్ష్మణ్, నరసింహులు, రామాంజనేయులు, నరసింహులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా పోలీసుల కాల్పుల్లో మరణించిన నిజాముద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎం.పీ డీ.కే అరుణ.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్. మహబూబ్ నగర్ జిల్లా.**

ఇటీవల ఆమెరికా పోలీసుల కాల్పుల్లో పాలమూరు వాసి నిజామొద్దీన్ మృతి చెందడం చాలా బాధాకరం. మహబూబ్ నగర్ లోని బి.కె.రెడ్డి కాలనీ లో నివాసముంటున్న నిజామొద్దీన్ కుటుంబాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి తో కలసి ఎం. పి. డి. కె. అరుణ పరామర్శించారు. నిజామొద్దీన్ మృతదేహన్ని పాలమూరుకు తీసుకొచ్చేలా ఇప్పటికే విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడానని అన్నారు. వీలైనంత త్వరగా నిజామొద్దీన్ మృతదేహన్ని పాలమూరుకు తీసుకువచ్చేలా కృషి చేస్తాను. అమెరికాలోని ఇండియన్ ఎంబసి అధికారులతో మాట్లాడతాను. ఈనెల 3న ఈ ఘటన జరిగినప్పటికీ ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది. గత 9ఏళ్ల నుంచి నిజామొద్దీన్ అమెరికాలో ఉంటూ గూగుల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల రూమ్ మేట్స్ మధ్య గొడవ జరిగిందనీ వారిని ఆపే ప్రయత్నంలో పోలీసులు వచ్చి నిజామొద్దీన్ ను కాల్చి



చంపినట్లు తెలుస్తోంది. నిజామొద్దీన్ పార్థీవ దేహాన్ని తీసుకొచ్చేందుకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరించేలా పెద్దలతో మాట్లాడతాను. నిజామొద్దీన్ మృతిపై తల్లిదండ్రులకు మాకు చాలా అనుమానాలున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపేలా కాన్సులేట్ జనరల్ తో కూడా మాట్లాడతాను అసలు అక్కడ ఏం జరిగింది. పోలీసులు ఎందుకు కాల్చి చంపాల్సి వచ్చింది. పూర్వాపరాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మృతుడు నిజాముద్దీన్ కుటుంబానికి అండగా ఉంటానని ఎంపీ భరోసా ఇచ్చారు.

# 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు-గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

# గవర్నర్ బతుకమ్మ శుభాకాంక్షలు

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డలందరికీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుకమ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

# సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

**బాపట్ల,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగింది. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు- కాజేసిన ఘటన కలకలం రేపింది. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు- పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు- ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు.

# విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

## జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

**అమరావతి,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తిగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు- పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్‌ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్-టె-క్ సిటీ- వంటి సూపర్ స్పెషాలిటీ- సంస్థలు ఏర్పాటు- చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటు-ంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

## -తెలంగాణ పల్లెల్లో సందడేసందడి-రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు

**నిజామాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ



భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

# దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

## దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, దిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనీఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

## వీసా రుసుమలు పిడుగుపై ఓవైసీ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

# రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**


హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

# చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

## కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.



# కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు

## -అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు-సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం

## -మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ-బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్లు- ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు- లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ-గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని, అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు-ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్‌డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ-ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.

# ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు

## -శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య-రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

## -రేవంత్‌కు కేషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కడ-ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-్రరిజం, లెఫ్ట్ -టె-్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.




# నేడు సూర్యగ్రహణం

## భారత్‌లో కనిపించని ప్రభావం

**హైదరాబాద్,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పితృ అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్య గ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పితృ అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది.ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం



ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు. అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్ట పండితులు తెలియజేస్తున్నారు.

# నేడు పిత్రు అమావాస్య

## శ్రాద్ధ కర్మలు చేయలేని వారు తర్పణం వదలాలి

**తిరుమల,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

ప్రతి ఏడాది పిత్రు పక్షాలు 15 రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పూర్వీకులకు, పిత్రు దేవతలను స్మరిం చుకు నేందుకు, నివాళి అర్పిం చేందుకు, శ్రాద్ధకర్మలను నిర్వహించి తర్పణాలు విడిచేందుకు అనువైన సమయంగా భావిస్తారు. ఈ ఏడాది ఈ పిత్రు పక్షాలు సెప్టెంబర్ 7న ప్రారంభ మయ్యాయి. మహాలయ అమావాస్యతో ముగియ నున్నాయి. ఆదివారం పిత్రుపక్షం ముగియ నుంది. దీనిని మహాలయ అమావాస్యగా కూడా పిలుస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వెంటనే సెప్టెంబర్ 7వ తేదీ నుంచి పిత్రుపక్షాలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా ఈ పిత్రు పక్షాల సమయంలో ముఖ్యమైన 2 ఖగోళ ఘటనలు చోటు- చేసుకో బోతున్నాయి. సుమారు 100 ఏళ్ల తర్వాత ఈ ఘటన జరగనున్నట్లు- చెబుతున్నారు. అదేమిటంటే.. ఈ ఏడాది పిత్రుపక్షాలు గ్రహణంతో ప్రారంభమై.. గ్రహణంతోనే ముగియనున్నాయి. అంటే.. సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం 2025తో ప్రారంభమై.. సెప్టెంబర్ 21వ తేదీన సంభవించబోయే సూర్యగ్రహణం 2025 రోజున ముగియనున్నాయి. ఈ పిత్రు పక్షాల సమయంలో పూర్వీకుల ఆశీస్సుల కోసం అలాగే పిత్రు దేవతలను సంతృప్తి పరిచేందుకు అనుకూలమైన సమయం. అలాగే.. మహాలయ పక్షంలో ఆచరించే శ్రాద్ధ కర్మలు, దానాలు, పుణ్య కార్యాల వల్ల సంతానం లేని వారికి సంతానం కలిగి, వంశాభివృద్ధి అవుతుంది. పిత్రు దోషాల వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, ఆటంకాలు తొలగి పోతాయి. ఈ క్రమంలో పిత్రు దేవతల ఆశీర్వచనం కోసం పరిహారాలు పాటించాలి.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఈ పిత్రు దోషాల వల్ల అనేక రకాల సమస్యలు కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చేపట్టిన పనులలో పదే పదే ఆటంకాలు కలగడం, కీర్తి, గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లడం, కుటుంబంలో స్త్రీక్రి చిన్న వయసులోనే వైధవ్యం ప్రాప్తించడం, కుటు-ంబంలో ఎవరో ఒకరికి మానసిక స్థితి సరిగా లేకుండా ఉండటం, అన్నిటికంటే ముఖ్యంగా సంతాన భాగ్యం లేకపోవడం, ఒకవేళ సంతానం కలిగినా ఆ పుట్టిన సంతానం జీవించకపోవడం వంటి సమస్యలు సంభవించే అవకాశం ఉంది. ఈ పిత్రు పక్షాలు ప్రారంభం సమయం లో ఇంటిని శుభ్రం చేసు కోవాలని శాస్త్రం చెబుతోంది. ఇల్లు పరిశ్రు భంగా ఉంటే ఆ ఇంట్లో పిత్రుదేవతల శక్తి ప్రసారానికి అనువైనదిగా పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. అలా కాకుండా ఇల్లు మురికిగా ఉంటే ప్రతికూల శక్తులు ఉంటాయి. ఎందు కంటే.. ఈ పిత్రు పక్షాల సమయంలో పిత్రు దేవతలు, పూర్వీకులు భూమిని సందర్శి స్తారని ప్రగాఢ నమ్మకం. కాబట్టి పిత్రు దేవతలకు స్వాగతం పలికేందుకు అనుకూలంగా ఉండేలా ఇంట్లో వాతావరణం చేసుకోవాలి. ముఖ్యంగా ఇంట్లో నైరుతి మూలను పిత్రు స్థానంగా పండితులు చెబుతారు. ఈ నైరుతి దిశలో పిత్రు దేవతలు కొలువుంటారని విశ్వసిస్తారు. కాబట్టి ఈ నైరుతి మూలన పిత్రు దేవతల ఆశీస్సుల కోసం, వారిని శాంతింప జేసేందుకు రోజూ సాయంత్రం దీపం వెలిగించడం ద్వారా శుభ ఫలితాలు ఉంటాయని చెబుతారు. అలాగే.. పిత్రు దేవతలను స్మరించుకుంటూ వారి కోసం ధ్యానం చేస్తే ఆ ఇంట్లో సుఖశాంతులు కలుగు తాయని కూడా బలమైన నమ్మకం.ఒకవేళ జల తర్పణాలు 15 రోజులు వదలడం వీలు కాని వాళ్లు మహా లయ అమావాస్య రోజునైనా తర్పణం తర్పణం వదలాలి. కాకులకు, జంతు వులకు ఆహారం పెట్టాలి. పేదవారికి అన్నదానం, వస్త్ర దానం చేయడం, బ్రాహ్మ ణులకు భోజనం పెట్టి తాంబూలం ఇవ్వడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. మహాలయ అమావాస్య రోజున తర్పణాలు వదిలే కార్యక్రమం పూర్తి చేశాక.. దసరా శరన్నవరాత్రులు ప్రారంభ మయ్యాక మాత్రమే తిరిగి శుభకార్యాలు ప్రారం భించాలి.

# రాజమండ్రి వాసులకు శుభవార్త

## తిరుపతికి నేరుగా విమానసర్వీస్

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు- సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ-ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్తపన్ను తొలగించమే కాదు.. రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

## రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

## మాచర్లలో స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు





**పల్నాడు,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మద్యం ముడుపుల కుంభకోణం

## షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు సొమ్ము

## చెన్నై,హైదరాబాద్‌లో ముగిసిన సిట్ సోదాలు

**అమరావతి,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండింటిపై సిట్ దాడులు చేసింది. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు-, ఆడిటర్లను విచారణకు రావాల్సిందిగా నోటీ-సులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు- అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది.2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టు-బడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

# తిరుమల శ్రీవారికే శఠగోపం

## స్వామివారి పరకామణి దోపిడీ

## ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు

**అమరావతి,సెప్టెంబర్20(సమయజ్యోతి):**



వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

## ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు-దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు

**విజయవాడ,సెప్టెంబర్20(సమయజ్యోతి):**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్టమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్



ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్ధిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్-4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.

# గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్



ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్-ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్-ఆఫ్-లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది.పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్ బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ- 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు.ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.

# ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్?- అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్సే చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు.2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్? పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను. ఓ వ్యక్తి గురించి అతడి వెనకాల ఎవరైనా ఏదైనా మాట్లాడుతారు. కానీ, నా ముందు సూటిగా మాట్లాడే వాళ్లనే ఎదుర్కొనేందుకు ఇష్టపడతాను. అప్పుడే అది ఆసక్తిగా ఉంటుంది. అలాంటి వాటికి నేను కూడా గట్టిగానే సమాధానం ఇవ్వగలుగుతాను" అని పాక్?? టీవీ ఛానెల్? డిబేట్?లో అఫ్రిదీ వ్యాఖ్యానించాడు. అలాగే తమ మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని, రజాక్ కూడా ఇర్ఫాన్ చెప్పినదాన్ని ఖండించాడని అఫ్రిదీ చెప్పాడు.




# సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు

ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్-పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్-4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్-4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి.పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది.గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్ అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి.2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్-4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.

# వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్

భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు.శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్ధంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.




# సూర్యకుమార్ బ్యాటింగ్‌కు ఎందుకు రాలేదు?

భారత్ – ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్‌లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్ ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు.భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు.ఓపెనర్లు అభిషేక్ శర్మ – శుభ్‌మాన్ గిల్ నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది.మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60-1.15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు.



# మహాభారతం నా 30 ఏళ్ల కల

## ఇది సినిమా కాదు..ఓ యజ్ఞం

'మహాభారతం' సినిమా కోసం తాను 30 ఏళ్ల నుంచి కలలు కంటున్నట్లు- ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఇతిహాసానికి జీవం పోయడానికి తాను మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు- తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరో రెండు నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలుకానున్నాయి. దీనిని ఒక సినిమాగా కాకుండా యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. ఈ సినిమా కోసం 30 సంవత్సరాలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాను. ఇది నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. మీ అందరూ మెచ్చేలా రూపొందించాలనుకుంటు-న్నా. దీనికోసం మీరంతా సిద్ధంగా ఉండాలి' అని ఆమిర్ తెలిపారు. గతంలో కూడా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడారు. దీన్ని ఒకే భాగంలో చూపించలేమని.. అందుకే సిరీస్‌లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు- చెప్పారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రూపొందనున్నట్లు- తెలిపారు. ఇండస్ట్రీలో ఎంతోమంది దర్శకులు దీనికోసం వర్క్ చేయనున్నారని .. స్టోరీ రాయడం పూర్తైన తర్వాత నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇక ఆమిర్‌ఖాన్ ఇటీ-వలే 'సితారే జమీన్ పర్', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం 'లాహోర్: 1947'లో నటించేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. ఇందులో సన్నీదేవోల్ కీలకపాత్రలో కనిపించనున్నారు.






## దీపిక తాజా కామెంట్స్

కల్కి గుంచేనని ..నెట్టింట వైరల్
ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.



## నాగార్జున
## శివ..మూవీ రీరిలీజ్




కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు- తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి' అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ -ట్రె-ండింగ్‌లో ఉన్నాయి.

## ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ- పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరెకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు- బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్ గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.




# 25 వరకు ఉంటామో పోతామో
## ఓజి హైప్‌పై సిద్ధూ కామెంట్స్





పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే దీనిపై వరుస పోస్ట్‌లతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్ గురించి తన స్టైల్‌లో పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. ఓజీ' హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉంది. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత పరిస్థితి ఏంటో?. మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను..' అంటూ పవన్‌ను తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు. దర్శకుడిని ట్యాగ్ చేస్తూ ఓజీ ఓ అద్భుతం అని సిద్ధూ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులో పవన్ పాడిన జపనీస్ పాటను విడుదల చేసింది. చిన్నప్పుడు నా గురువు చెప్పిన హైకూ చెప్తాను విను. వాషి యో వాషి.. అంటూ పవన్ చెప్పిన ఈ జపనీస్ హైకూ ఆకట్టుకుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685